# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 03-06-2016**

కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు

-----------------------------------

1. వరంగల్ లో అగ్రికల్చర్ కాలేజి ఏర్పాటు చేయాలని నిర్ణయం.

2. వరంగల్ జిల్లా మామునూర్ లో వెటర్నిటీ కాలేజి ఏర్పాటు చేయాలని నిర్ణయం.

3. తెలంగాణ రాష్ట్రంలో ఫిషరీస్ సైన్స్ కాలేజి ఏర్పాటు చేయాలని నిర్ణయం. మిషన్ కాకతీయ వల్ల చెరువులు బాగుపడ్డాయి కాబట్టి వాటిలో మత్స్యసంపదను పెంచాలని నిర్ణయం.

4. మెదక్ లో NIMZ, హైదరాబాద్ ఫార్మా NIMZ కోసం టిఎస్ఐఐసి రూ. 784 కోట్లు హడ్కో రుణం పొందడానికి ప్రభుత్వ గ్యారంటీ ఇవ్వాలని నిర్ణయం.

5. దేవాదాయ, ధర్మాదాయ ధార్మిక సంస్థల్లో ట్రస్ట్ మెంబర్ల సంఖ్యను పెంచాలని నిర్ణయం. కోటి ఆదాయం దాటిన సంస్థల్లో సభ్యుల సంఖ్యను 9 నుంచి 14, రూ. 25 లక్షల నుంచి కోటి వరకు ఆదాయం ఉన్న సంస్థల్లో కూడా 9 నుంచి 14, రెండు నుంచి 25 లక్షల ఆదాయం కలిగిన సంస్థల్లో 5 నుంచి 7, రెండు లక్షల ఆదాయం లోపు వున్న వాటిలో మూడు నుంచి ఐదుకు ట్రస్టు మెంబర్లను పెంచాలని కేబినెట్ నిర్ణయించింది.

6. దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు ప్రభుత్వ ఖజానా నుంచే జీతాలు చెల్లించడానికి అవసరమైన విధానం రూపకల్పన కోసం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధ్యక్షతన శ్రీనివాసయాదవ్, నాయిని నర్సింహారెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్ రావులతో కేబినెట్ సబ్ కమిటీ. దేవాలయాల్లో వచ్చే ఆదాయం – దేవాలయ మాన్యాలు – అక్రమాల నియంత్రణ – హుండీ ఆదాయం దుర్వినియోగం తదితర అంశాలపై అధ్యయనం జరిపి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలి. గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్ష్యానికి గురైన దేవాలయాలకు పూర్వ వైభవం తేవడానికి కృషి.

7. మైక్రో ఇరిగేషన్ ను ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ 1000 కోట్ల రూపాయల నాబార్డు రుణం పొందేందుకు ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వాలని నిర్ణయం.

8. తెలంగాణలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పడానికి, శాస్త్రీయమైన శీతల గిడ్డంగుల నిర్మాణం కోసం అవసరమైన వ్యూహాన్ని వ్యవసాయం, మార్కెటింగ్ శాఖలు ఖరారు చేయాలని నిర్ణయం. కల్తీల నిరోధానికి చర్యలు తీసుకోవడానికి సిఫారసులు చేయాలి.

9. గోదావరిపై నిర్మించే ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్రతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను కేబినెట్ ఆమోదించింది.

10. అసైన్డ్ భూముల నిగ్గు తేల్చేందుకు, కమతాల ఏకీకరణకు, భూముల క్రమబద్ధీకరణకు, ప్రభుత్వ శాఖల వద్ద నిరుపయోగంగా వున్న భూముల వినియోగం కోసం అవసరమైన విధానం రూపొందించాలని రెవెన్యూ శాఖను ఆదేశిస్తూ నిర్ణయం.

11. మహారాష్ట్ర అభ్యంతరాలు, నీటి లభ్యత, ఎక్కువ నీటిని వినియోగించుకోవడమే లక్ష్యంగా ప్రాజెక్టుల రీ ఇంజనీరింగ్, రీడిజైన్ చేయాలనే నిర్ణయానికి కేబినెట్ ఆమోదం. ప్రాణహిత – చేవెళ్ల, దేవాదుల, కంతనపల్లి, రాజీవ్ సాగర్ ఇందిరాసాగర్, ఎస్ఆర్ఎస్పీ వరద కాలువ ప్రాజెక్టుల రీడిజైనింగ్ ఆవశ్యకతను కేబినెట్ అంగీకరించింది.

12. తెలంగాణలో ఎంత మంది ఇంజనీర్లు, ఎంతో మంది టీచర్లు అవసరం? ఎంత మంది విద్యార్థులు ప్రతీ ఏటా ఇంజనీర్లు, టీచర్లు అవుతున్నారు? ఉద్యోగ అవకాశం లేకున్నా ఇంజనీరింగ్, బిఇడి కాలేజీల వల్ల వచ్చే అర్హులు నిరుద్యోగులు అవుతున్నారు. ఇలా జరగకుండా ఏమి చేయాలనే విషయంలో అవసరమైన విధానం రూపొందించాలని విద్యాశాఖను ఆదేశిస్తూ నిర్ణయం.

13. గోదావరి, కృష్ణా నదుల్లో వాటా ప్రకారమే ప్రాజెక్టులు కడుతున్నా ఏపీ ప్రభుత్వం అబద్ధాలు ప్రచారం చేస్తోంది. అబద్ధాలతో, అర్ధరహిత వాదనలతో కేంద్రానికి లేఖలు రాస్తున్నది. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం గట్టిగా స్పందించాలి. నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రిని, కృష్ణా బోర్డు అధికారులను కలిసి వాస్తవాలు చెప్పి రావాలి. అవసరమైతే ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు నేతృత్వంలో బృందం ప్రధానిని కలిసి రావాలి.

14. వచ్చేనెలలో జరిగే తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో ప్రభుత్వ యంత్రాంగమంతా భాగస్వామ్యం కావాలి.

15. సాదా బైనామాలు, మ్యుటెషన్స్, పౌతీల విషయంలో ప్రభుత్వం ఇటీవల తెచ్చిన భూ పరిపాలనా సంస్కరణలు కట్టుదిట్టంగా అమలు చేయాలి.

16. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం సైట్ వైజ్ టెండర్లు పిలవాలి. స్థానికులకే నిర్మాణ బాధ్యతలు అప్పగించడానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**సిపిఆర్ఓ టు సిఎం**